క్లుప్తంగా

తడి, పొడి చెత్తతో ఎరువు తయారీ


బస్తాల్లోకి ఎరువు నింపుతున్న జీపీ సిబ్బంది

రామడుగు: మండల కేంద్రంలోని సెగ్రిగేషన్ షెడ్డులో తడి, పొడి చెత్తతో తయారు చేసిన ఎరువును శనివారం పంచాయతీ సిబ్బంది బస్తాల్లో నింపి నిల్వ చేశారు. ఎరువును హరితహారం నాటిన మొక్కలకు వినియోగిస్తామని సర్పంచ్ పంజాల ప్రమీల తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్మోహన్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

సైదాపూర్: మండల కేంద్రంలో నిర్మించిన హైమాస్ట్ లైట్లను హుజూరాబాద్ ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. సైదాపూర్, బొత్తలపల్లి, జాగీర్‌పల్లి గ్రామాల్లో ఎంపీటీసీ తొంట ఓదేలు 15వ ఆర్థిక సంఘం నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఐ జనార్దన్, ఎస్ఐ ఆరోగ్యం, సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి


పనులు పరిశీలిస్తున్న అనీల్‌కుమార్‌గౌడ్

రామడుగు: మండల కేంద్రంలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్‌కుమార్‌గౌడ్ పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కంట్రాక్టర్‌ను ఆదేశించారు.

ఎస్సైని కలిసిన సర్పంచులు



ఎస్సైతో సర్పంచులు

గంగాధర: గంగాధర ఎస్సైగా బదిలీపై వచ్చిన అభిలాశ్‌ను మండలంలోని సర్పంచులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. మండలంలోని పలువురు నాయకులు సైతం ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిశారు.

సుదగోని రాజేశ్‌కు నివాళి


నివాళి అర్పిస్తున్న నాయకులు

మానకొండూర్: తెలంగాణ ఉద్యమంలో అమరుడైన మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన సుదగోని రాజేశ్ వర్ధంతిని శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడసంఘం అధ్యక్షుడు తిరుపతిగౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నవీన్, వీరాస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బొమ్మ వెంకటేశ్వర్లుకు..

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తిలో శనివారం మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సేవలను కొనియాడారు. కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పి. రాజు, మాజీ ఎంపీటీసీ బి. శివలీల, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలోని ఆవరణలో బీజేపీ నాయకులు బొమ్మ వెంకటేశ్వర్లు వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంపీటీసీ సంతోష్, మునిగంటి సంతోష్, కొండా మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇలాగైతే ఎలా..?

- కాకతీయ కాలువ పక్కన పేరుకుపోతున్న చెత్తాచెదారం
- గ్రామాల్లోని డంపింగ్‌యార్డుకు తరలించని వైనం
- పలుచోట్ల రెయిలింగ్ లేక ప్రమాదకరంగా కాలువ
- ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువు


కాకతీయ కాలువ పక్కన డంపింగ్ చేస్తున్న చెత్త

చొప్పదండి: ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కాలువ వెంట అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీంతో వివిధ గ్రామాలకు డంపింగ్ యార్డుగా మారుతోంది. మరోవైపు గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు ఉన్నా లేనట్టే, నిర్మానుష్యంగా ఉన్న కాలువ వెంట చెత్త పడేస్తుండటంతో కాలువ వెంట ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన కాలువ వెంట రక్షణ చర్యలు చేపట్టడంలో ఎస్సారెస్పీ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. పలుచోట్ల కాలువకు రెయిలింగ్ లేక ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించకపోతే కాలువ వెంట చెత్తాచెదారం పేరుకుపోవడంతోపాటు ప్రమాదాలకు నిలయంగా మారనుంది.

• కాలువ పక్కన వేస్తున్నారు..

ఆర్నకొండ, చొప్పదండి శివారులో కాలువ వెంట చెత్త పేరుకుపోతోంది. ప్రధాన కాలువ వెంట ఉన్న ఎస్సారెస్పీ స్థలాల్లో చెత్త వేస్తుండటంతో కుక్కలకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. రోజుల తరబడి చెత్త పేరుకుపోతుండటంతో దుర్వాసన వెలువడుతోంది. కొద్దినెలల క్రితం పేరుకుపోయిన చెత్త సమీపంలో కుక్కలు ఎడ్లబండిని తరమడంతో బండితో సహా ఓ రైతు ప్రధాన కాలువలో పడి మృతి చెందాడు. ప్లాస్టిక్ వ్యర్థాలు గాలికి దారి వెంట కొట్టుకువస్తున్నాయి.

• భద్రత చర్యలు లేవు

రెవెల్లి హెడ్ రెగ్యులేటర్ నుంచి మండలంలోని కాట్నపల్లి శివారు వరకు ఉన్న కాకతీయ ప్రధాన కాలువ వెంట రక్షణ చర్యలు తీసుకోవడం లేదు. హెడ్ రెగ్యులేటర్ వద్ద ఎడమ వైపు కాలువను చదును చేసి వదిలేశారు. కనీసం కాలువకు ఆనుకుని మట్టిని కట్టలాగా కూడా పోయలేదు. దీంతో దారి చదునుగా మారింది. రాత్రి పూట వాహనాలు అదుపు తప్పినా, ఎదురుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇచ్చే క్రమంలో కాలువలో పడే ప్రమాదం ఉంది. వంతెనలు ఉన్న ప్రదేశాల్లో కాలువ వెంట కొద్ది దూరం రెయిలింగ్ ఉంటే రక్షణగా ఉండే అవకాశం ఉంది. కాలువను చదును చేసి వదిలేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


రెయిలింగ్ లేని కాకతీయ కాలువ

రోడ్డు విస్తరణ చేయాలి



కాకతీయ కాలువ వెంట రక్షణ చర్యలు తీసుకోవాలి. రైతులు రాత్రి, పగలు వ్యవసాయ భూముల వద్దకు వెళ్తున్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా కాలువ వెంట రెయిలింగ్ ఏర్పాటు చేయాలి. ఏళ్లుగా కాలువను చదును చేసి వదిలేశారు. రోడ్డు వెడల్పు చేయాలి.

– మోదుంపల్లి విజయ్, ఆర్నకొండ

గుంతలు పూడ్చుతున్నాం

ఎస్సారెస్పీ ప్రధాదాన కాలువ పక్కన మొరం తొలగించడంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతలను పూడ్చేందుకు చెత్తను వేస్తున్నారు. చెత్తను చదును చేయించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. కాలువ పక్కన రెయిలింగ్ ఏర్పాటుపై ఎస్సారెస్పీ అధికారులు చర్యలు చేపట్టాలి.

– దామెర విద్యాసాగర్ రెడ్డి, సర్పంచ్, ఆర్నకొండ

విద్యార్థులు పట్టుదలతో చదవాలి


మాట్లాడుతున్న సత్యనారాయణ


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్

మానకొండూర్: పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని వరంగల్ ప్రాంతీయ విద్యా సంయుక్త సంచాలకులు సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు పలుసూచనలు చేశారు. విద్యార్థులకు మెలకువలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మధుసూదనాచారి, హెచ్‌ఎం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

ఇల్లందకుంట: పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని మండల ఇన్‌చార్జి విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని బూజునూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడంతో విద్యార్థులతో పాటు స్కూల్ సమస్యలను తెలుసుకోవచ్చన్నారు. అనంతరం హెచ్‌ఎం సరిత విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్‌ను బహుమతిగా అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సరిగొమ్ముల వెంకటేశ్ విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ స్కూల్ హెచ్‌ఎం పద్మ, టీచర్లు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం


సర్వే చేస్తున్న విద్యార్థులు

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో వికాస్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ప్రత్యేక శిబిరం శనివారంతో ముగిసింది. చివరి రోజు వలంటీర్లు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సర్పంచ్ విజయేందర్‌రెడ్డికి అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సర్పంచ్ సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.రమణ, కోఆర్డినేటర్ స్వప్న, ఉపాధ్యాయులు ప్రసాద్, సతీష్, శ్రీనివాస్, కుమార్, తిరుపతి,అరుణ్, సంగీత, మమత, మౌనిక పాల్గొన్నారు.

వరిపొలాల పరిశీలన



గంగాధర: మండలంలోని సర్వారెడ్డిపల్లి, తాడిజర్రి, కాసారం, గర్శకుర్తి గ్రామాల్లో శనివారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంటల నమోదు పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి రాజు అగ్గితెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందుల పిచికారీ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి


హిమ్మత్‌నగర్‌లో పంటను పరిశీలిస్తున్న కృష్ణారెడ్డి

వీణవంక: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రాష్ట్రంలో కనీసం ఎలాంటి పథకం లేదని మండిపడ్డారు. మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫసల్ బీమాను రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని, రైతుల పట్ల కేసీఆర్ కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని, దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.80వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఫసల్ బీమాను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరివేద మహిపాల్‌రెడ్డి, మడుగూరి సమ్మిరెడ్డి, ఎర్రబెల్లి సంపత్‌రావు, నరసింహారాజు, మాడ గౌతంరెడ్డి, ప్రవీణ్, సుధాకర్, సంది సురేందర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి, సదానందం గౌడ్, చేపూరి రాజు, కోమాల్‌రెడ్డి, పోతరవేన రాజు, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు అందజేత


సైకిళ్లు అందిస్తున్న ఆర్‌జేడీ సత్యనారాయణ

మానకొండూర్: మండలంలోని కొండపల్కల ప్రభుత్వ హై స్కూల్‌లో శనివారం బిగ్‌హాగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్‌జేడీ సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలని, సమాజానికి సేవచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రూ. నాలుగు లక్షలకుపైగా విలువ చేసే 62 సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో డీఈవో జనార్దన్, సర్పంచ్ వంశీధర్‌రెడ్డి, ఎంఈవో మధుసూదన్, ఫౌండర్ జమునప్రవీణ్, జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి సంపత్‌రావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

శంకరపట్నం: మండల కేంద్రంలోని కేశవపట్నంలో శనివారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి నూతన పాల ఉత్పత్తులు


ప్రొడక్ట్స్ విడుదల చేస్తున్న శ్రీనివాస్, నాయకులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాగార్జున డెయిరీ ప్లాంట్ ఆవరణలో శనివారం నూతన పాల ఉత్పత్తులను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల నుంచి స్వచ్ఛమైన పాలను సేకరిస్తూ నాణ్యమైన పాల ఉత్పత్తుల తయారుచేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డెయిరీ చైర్మన్ ప్రభాకర్‌రావు, డైరెక్టర్ గణేశ్‌రావు, డెయిరీ సీఈవో బాలరాజు క్రిష్ణప్రసాద్, జీఎం రాధాకృష్ణ, మేనేజర్లు పర్శరాములు, శివకుమార్, సంపత్ సుధాకర్‌రావు, పుల్లూరి సాగర్‌రావు, ఆకునూరి సుధాకర్, మాటూరి శ్రీనివాస్,నాయకులు చొల్లేటి కిషన్‌రెడ్డి, వర్ధినేని రవీందర్‌రావు, ఆర్‌కే రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

శంకరపట్నం: మండలంలోని కరీంపేట గ్రామంలో శనివారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు స్వామి, రాజు, సదానందం, కొమురయ్య, హనుమంతు, రవి, సమ్మయ్య, లింగస్వామి, రమేశ్‌లు పాల్గొన్నారు.

చిగురుమామిడి ఎస్సైగా సామల రాజేశ్



చిగురుమామిడి: చిగురుమామిడి ఎస్సైగా సామల రాజేశ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన దాస సుధాకర్ బదిలీపై సిరిసిల్ల జిల్లాకు వెళ్లారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన సామల రాజేశ్ బదిలీపై చిగురుమామిడికి వచ్చారు. అనంతరం ఎస్సై మాట్లాడారు. ప్రజా రక్షణకు పోలీసులు ఉన్నారని, ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

కార్గో ద్వారా ఇంటికే శ్రీసీతారాముల తలంబ్రాలు

హుజూరాబాద్: శ్రీరామనవమిని పురస్కరించుకొని భద్రాచలం శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ తలంబ్రాలను హుజూరాబాద్ ప్రాంత ప్రజలకు ఆర్టీసీ కార్గో సర్వీసు ద్వారా అందజేయనున్నామని హుజూరాబాద్ డిపో మేనేజర్ పి.అర్పిత శనివారం ప్రకటనలో తెలిపారు. భద్రాచలం వెళ్లలేని భక్తులు తలంబ్రాలు కావాలనుకుంటే రూ.116 చెల్లిస్తే ఇంటికే వస్తాయని, వివరాలకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎల్.చంద్రమౌళి 9154298559 నంబర్‌ను లేదా బస్టాండ్‌లోని కార్గో ఆఫీస్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు మొలుగూరి సాంబయ్య సంస్మరణ సభ

హుజూరాబాద్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆదివారం బహుజన విప్లవ గాయకుడు మొలుగూరి సాంబయ్య సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని రచయిత ఇమ్మడి సంపత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు విశ్వజన కళా మండలి జాతీయ అధ్యక్షుడు డా.జి.మాష్టార్జీ, ప్రధాన కార్యదర్శి డా.టి. తిరుపతయ్యలు హాజరవుతారని తెలిపారు. మేధావులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీల ఎన్నిక

హుజూరాబాద్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో 19న మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం మహనీయుల జయంతి ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించనున్నామని ప్రస్తుత అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ బొరగాల సారయ్య తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కమిటీ ఎన్నికలో బీసీ, ఎస్సీ, మైనార్టీ ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, కవులు, కళాకరులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ రాజలింగం, అంబేద్కర్ జయంతి కమిటీ ప్రధాన కార్యదర్శి ఖలీద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ చంద్రయ్య, సమన్వయకర్తలు వేల్పుల రత్నం, ఇల్లందుల సమ్మయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బొడ్డు ఐలయ్య, గంట మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు అగ్ని గుండాల కార్యక్రమం

చొప్పదండి: మండలంలోని చొప్పదండి, కొలిమికుంట, కాట్నపల్లి గ్రామాల శివారులోని శ్రీగట్టు మల్లికార్జునస్వామి దేవస్థానంలో ఆదివారం అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహించనున్నామని ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు, ఒగ్గు పూజారులు తెలిపారు. మల్లికార్జునస్వామి, భ్రమరాంబదేవి కల్యాణ మహోత్సవంతో పాటు అగ్ని గుండాలు, పట్నం నిర్వహిస్తామని, కొలిమికుంటకు చెందిన ఎన్ఆర్ఐ పూరెల్ల సౌమ్య సత్యనారాయణ దంపతులు భక్తులకు అన్నదాన చేస్తారని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాల్య వివాహాలను అరికట్టాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

రామడుగు: బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ కన్వీనర్ కవిత తెలిపారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ చిలుముల రజిత అధ్యక్షతన గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అనాథ పిల్లల పరిరక్షణ, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, మత్తుపదార్థాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ సరోజన పలువురు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి, పారిశుధ్యంపై శిక్షణ

తిమ్మాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలకు పల్లె ప్రగతి, పారిశుధ్యంపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కేతిరెడ్డి వనిత శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మరుగుదొడ్ల వాడకం, చెత్తాచెదారం నిర్వహణ, మురికినీటి నిర్వహణ వివరంగా తెలియజేశారు. 20న ఫీల్డ్ విజిట్‌లో భాగంగా మండలంలోని రామకృష్ణకాలనీ గ్రామాన్ని శిక్షణ తీసుకునేవారు సందర్శించి గ్రామంలో పారిశుధ్య ప్రణాళిక తయారు చేస్తారని అన్నారు. స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్లు టి. రమేష్, కే. వేణు ప్రసాద్, కే శ్రీధర్ లు మాస్టర్ ట్రైనర్స్‌గా శిక్షణ అందిస్తున్నారు. కార్యక్రమంలో డీపీవో వీర బుచ్చయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీవో కిరణ్ కుమార్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, చెన్నబోయిన రవీందర్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలత, ఏవో సురేందర్ హెల్త్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రావుల రమేష్

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన భవనానికి సర్పంచ్ రావుల రమేష్ శనివారం ఉదయం భూమిపూజ చేశారు. రూ. నాలుగు లక్షలతో భవనం నిర్మిస్తున్నామని, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సహకారంతో గ్రామంలోని వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు వంగల శ్రీనివాస రెడ్డి, కనకయ్య, రాజేందర్, రవి, బ్రహ్మచారి, శ్రీను, సత్యం, కష్ణ, కుమారస్వామి, రమేష్ , మహేష్, రంజిత్, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

మానకొండూర్: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయ ద్వారపాలక–సుదర్శన ప్రతిష్ఠ సహిత అష్టోత్తర శతఘటాభిషేక ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు శనివారం లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పండితులు రమణాచార్య, సుడా చైర్మన్ జీవీఆర్, జెడ్పీటీసీ శేఖర్, గ్రామపెద్దలు విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల కవిత, ఉండింటి సులోచన, ఆలయకమిటీ సభ్యులు వెంకటస్వామి, కొమురయ్య, భారతి, పర్శరాములు, రవి, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సరస్వతీ విగ్రహ..

సైదాపూర్: మండల కేంద్రం వెన్కెపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం సరస్వతీ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. పాఠశాలలో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ద్వారా కృషి చేస్తానని సర్పంచ్ గణేశ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొత్త మల్లారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మధుసూధన్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆంజనేయులు, రమ, సమత, స్వరూప, ఆలేటి శ్రీనివాస్, రాజు, స్వామి, విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మానకొండూర్: విగ్రహాన్ని తీసుకొస్తున్న జీవీఆర్, జెడ్పీటీసీ


సైదాపూర్: పాఠశాలలో సరస్వతీ విగ్రహం ప్రతిష్ఠాపన